కథ

# ముద్దబంతి పూవుల్లో

-చిల్లర భవానీదేవి

"నేనిప్పుడే పెళ్ళి చేసుకోను" సీరియస్‌గా అంటున్న కొడుకుని అమాయకుడ్ని చూసినట్టుగా చూసింది అన్నపూర్ణ.

"చేసుకోమని ఎవరన్నారు? అనూని ఓసారి చూడు. ఆపై నీ అభిప్రాయాన్ని మేము కాదంటేగా!"

"చేసుకోనప్పుడు చూడటం మాత్రం దేనికి?" పదునుగా వుంది మనోజ్ స్వరం.

"చిన్నప్పటి నుంచీ అనూరాధనినీ భార్య అనుకున్నాం..."

"దానికి నేనా బాధ్యుడ్ని?" కోపంగా వుందతని స్వరం.

"అంత కోపం ఎందుకురా! ఆడపిల్ల గలవాళ్ళు ఇంకెన్నాళ్ళు ఆగుతారు చెప్పు? నువ్వోసారి చూసి..."


ఇంక అమ్మ మాటలకి ఎదురు చెప్పలేకపోయాడు మనోజ్.

"ఆ పల్లెటూరి బైతుని సాయంత్రం చూసి రాత్రి బస్‌కి హైదరాబాద్ వెళ్ళాలి.. నా లీవ్ వేస్టవుతుంది" అల్టిమేటం జారీ చేసి అలా పొలాలకేసి నడక సాగించాడు.

మనోజ్ మనసు కుతకుతా వుండికిపోతోంది. హైదరాబాద్‌లో ఫ్రెండ్స్‌తో హాయిగా కాలక్షేపం చేస్తున్న మనోజ్, 'తల్లికి బాగా లేదన్ని' టెలిగ్రాం అందుకుని ఆదరా బాదరాగా వచ్చాడు. మామయ్య ఆడిన నాటకం అని తెలిసి అనూరాధని చూడా లంటే మరింత కోపంగా వుంది.

మెగా సిటీలో చుడీదార్లు, మిడ్డీలలో కళ్ళు జిగేల్మనేలా కన్పడే అమ్మాయిల్లో ఒకర్ని ప్రేమించి, ప్రేమించటంలోని థ్రిల్‌ని అనుభవించి తర్వాత పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు.

మేనకోడల్ని కోడలుగా చేసుకోవాలని అమ్మ తాపత్రయం. ఈ పల్లెటూరి గబ్బిలాయిని తను మాత్రం ఛస్తే చేసుకోడు. నామమాత్రంగా పెళ్ళి చూపులకి అటెండ్ అయి ఝామ్మని రాత్రి బస్‌కి హైదరాబాద్ వెళ్ళిపోతాడు.



వంట చేల గట్ల మీద ఆలోచిస్తూ అడుగు లేస్తున్నాడు. నీలి ఆకాశానికి కొంగల బారులు మేలిమునుగేస్తున్నాయి. విస్తరిస్తున్న అలలు చెరువు కౌగిట్లోంచి బయటకు రాలేక చెరువు అంచుల్ని ముద్దు పెట్టుకుని లయించిపోతున్నాయి.

ఒక్క సారిగా ఉలిక్కి పడ్డాడు. ఆ అమ్మాయిని చురుగ్గా చూశాడు. 'అబ్బా' అనుకుంటూ నుదురు తడుముకున్నారిద్దరూ.

తీవ్రంగా చూడబోయి చేతకాక 'సారీ' అంటూ ఆమె కళ్ళలోకి చూశాడు.

నీలాలు మెరిసినట్టున్న ఆ కనుపాపల్లో తన నీడే కన్పించింది.

అతని అవస్థ చూసి సన్నగా నవ్వింది. పారిజాతం వూలు రాలిన నిశ్శబ్ద నీణాస్వనం అది.

ఇంత అందంగా ఆడపిల్లలు నవ్వగలరని అతనికి మొదటసారిగా తెలిసింది.

కింద రాలిన బంతి వూలను ఏరి ఒళ్ళో వేసుకుంటుంటే పొడుగాటి వాలుజడ ముందుకు వాలి చెవిలో ఏదో గుసగుసలు చెపన్తున్నది కాబోలు. ఆమె పెదవులపై నున సిగ్గు గంతులు వేస్తోంది.

గులాబీ రంగు లంగా, జాకెట్టు, నల్ల ఓణీలో రోజాపూవులా వుంది. ముద్దబంతి పూవులా ఒద్దికగా వున్న అలాంటి అమ్మాయిలు సిటీలో కన్పించరు. డబ్బాలా పైనుంచి కింది దాకా చూడీదార్లు దిగేసుకుని బస్సుల కోసం పరుగెత్తే సిటీ అమ్మాయిలు గుర్తొచ్చారు.

పల్లెటూరి జీవన విధానానికి అలవాటు పడిన ఈ అమ్మాయిలో ముగ్ధత్వం, సుకుమారత, సౌందర్యం సమపాళ్ళలో వుండటం మనసుకు ఆహ్లాదాన్నిస్తోంది.

బంతివూలు ఏరటంలో సాయం చేసి ఆమె కొంగులో పోశాడు.

చిలిపిగా కళ్ళల్లోకి చూసి నవ్వి పరుగు పరుగున వెళ్ళిపోయిందామ్మాయి.

గాలి అలల మీద తేలి వస్తున్న పాంజేబుల సవ్వడి మధుర సంగీతంలా వుందతనికి.

ఇక పెళ్ళి చూపులకు వెళ్ళాలనే లేదు. మరో సారి ఆ ముద్దబంతి పూవును వెదికి పట్టుకోవాలి పల్లెలో.

తల్లి మందలింపుతో తప్పనిసరయి మేనమామ ఇంటికి వెళ్ళాడు.

వరండాలో ఉంచిన నీళ్ళతో కాళ్ళు కడుక్కొని లోపలికెళ్తుంటే కర్టెన్ చాటు నుంచి వినిపించిన పాంజేబుల సవ్వడికి మనసులో ఏదో తటిల్లత మెరిసినట్టయింది. అటూ ఇటూ చూశాడు. ఎవ్వరూ కన్పించలేదు.

పెళ్ళి చూపులంటేనే కోపంగా వుంది. ఈ అనూరాధ తన మేనమామకు పుట్టడమెందుకు? పుట్టింది పో తననే భర్తగా అనుకోవడమెందుకు? ఖర్మ గాకపోతే...

కోపంగా తల దించుకుని కూర్చున్న కొడుకుని మందలించింది అన్నపూర్ణ.

"కాస్త తలెత్తి చూడరా పిచ్చి సన్నాసీ..."

"అనూ! నువ్వు కూడా! బావని చిన్నప్పుడు చూసి వుంటావు".

తనకిలాంటి ఇరకాటాన్ని కల్పించిన అనూరాధని తీక్షణంగా చూద్దామని తలెత్తాడు మనోజ్.

కళ్ళ ముందు వంద మెరుపులు...ముద్ద బంతి వూలు వర్షంలా కురుస్తున్నాయి. తెల్ల ఓణీ, నీలి రంగు లంగా, జాకెట్టూ ధరించిన అనూ...ఆకాశ దీపంలా వుంది. పొద్దుటి నుంచి తన మనసు నిలవనీయని ఆ నవ్వు ఆమె పెదవులపై ఇంకా మెరుస్తూనే వుంది.

పొడుగాటి వాలుజడలో నాగుపాము పడగమీద మణిలాగా బంగారు నన్నె ముద్దబంతి వూవు ఫక్కున నవ్వింది.

"పిల్ల నచ్చినట్టేనా..?"

అన్నపూర్ణ మాటలకు మనోజ్ మనసులో విద్యుత్తరంగాలు. పక్క గదిలోకి పారిపోయిన పాంజేబుల సవ్వడి.







## క్రొత్త అందాల ఫిల్మ్‌నగర్

సినిమాలు హిట్టూ, ఫ్లాపులతో సంబంధం లేకుండా తనకు నచ్చిన పంథాలో వరుసగా సినిమాలు తీస్తున్న దర్శకుడు భరత్ వందన్ తాజాగా తీస్తున్న 'ఫిలిమ్‌నగర్' సినిమాలో నీలమ్, శ్రద్ధ అనే క్రొత్త అందాలను ముంబాయి నుంచి రప్పించాడు. వీళ్లను తెరమీద చూసినపుడు అప్పుడే మొగ్గ విచ్చుకున్న రోజాలను ఫ్రెష్‌గా చూసిన అనుభూతి కల్గుతుందని అంటున్నాడు.

మరో నెల రోజుల వరకూ ముహూర్తం కోసం ఆగటం ఎంతో కష్టంగా వుంది మనోజ్‌కి.

'విరహము కూడా సుఖమే కాదా

నిరతము చింతన మధురము గాదా'

అని పాడుకుంటూ రోజులు గడిపాడు.

పెళ్ళి తతంగమంతా ట్రాన్స్‌లో వున్నట్టు ముగించాడు.

ఆసక్తిగా, ఆనందంగా ఎదురు చూసే తొలిరేయి.. తెల్ల చీరలోరలో దగ్గరికొచ్చిన అనూని మాట్లాడనీయలేదు మరి...

"ఒరేయ్...నేనురా...వదులు..." మామయ్య మాటలకు సిగ్గుపడి వదిలేశాడు.

"మనూ! అనూరాధ తల్లిలేని పిల్ల. దానికి ఏ లోటూ తెలీకుండా పెంచాను. నీతో పెళ్ళి కావాలని, నీకోసం ఎన్ని దేవుళ్ళకు మొక్కుకుందో...దానికి నోరు లేదు గానీ..ఆ మూగతనమే రాకపోతే నా తల్లి సంగీత సరస్వతి కదూ..." ఆయన గొంతు రుద్ధమయింది.

మనోజ్ కాళ్ళ కింది భూమి కదిలిపోతున్నది.

"ఏమిటి మామయ్యా..మీరనేది?...అనూ...మూగదా!"

"అవును బాబూ! నీకు తెలీదా?" ఈసారి నివ్వెరపోవడం ఆయనవంతయింది.

"మరి నాకు ముందే ఎందుకు చెప్పలేదు?" మేనల్లుడి గొంతులో తీవ్రతకు తెల్లబోయాడాయన.

"నేను చెప్పేది కాస్త సావధానంగా విను మనోజ్.. పద్నాలుగేళ్ళ వయసప్పుడు రోగ రూపంలో గొంతును వెనక్కి తీసుకున్నాడు దేవుడు. అదృష్టమో...దురదృష్టమో...చెవులు మాత్రం సరిగ్గానే పని చేస్తాయి. కమ్మని కంఠ స్వరంతో ఎన్నెన్ని పాటలు పాడేది చిట్టి తల్లి! అయినా అమ్మకి అన్నీ తెలుసు.. నీకు చెప్పే వుంటుందనుకున్నాను" అనునయించబోయాడు.

"అనుకుంటే సరా! తండ్రిగా ఈ విషయాన్ని నాతో ముందుగానే చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా? మూగదాన్ని నా మెడకు తగిలించి నా గొంతు కోస్తారా?" ఆగ్రహంగా అంగలు వేస్తూ వెళ్ళిపోయిన అల్లుణ్ణి ఆపలేక చతికిలపడ్డాడాయన.

పాంజేబుల సవ్వడి తడబడుతోంది. ఆ సవ్వడి కర్ణకఠోరంగా అన్పిస్తోంటే వినలేక గేటు దాటాడు మనోజ్.

ఇంటికి వచ్చేశాడు. తల్లితో ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

కిటికీ లోంచి బయటికి చూస్తే వుచ్చపూవు లాంటి వెన్నెల. మల్లెలు ఒళ్ళు విరుచుకుంటున్నాయి. మనసు మండిపోతోంది.

ఎంత మోసం! అనూరాధ మాత్రం ఎంత నంగనాచి...తాను మూగ దాన్నని సైగలతోనైనా చెప్పొచ్చుగనా! దెయ్యంలా మిడిగుడ్లేసుకుని చూడకపోతే... పిడికిలి బిగించి గోడకు కొట్టాడు..షిట్!

రిజర్వేషన్ కాన్సిల్ చేసుకుని మర్నాడే వెళ్ళిపోవడానికి సిద్ధమవుతున్న కొడుక్కి ఎన్నో విధాల నచ్చజెప్పింది అన్నపూర్ణ.

"అనూ..చాలా మంచి పిల్లరా! నువ్వంటే ఎంత ప్రేమో! ఎన్ని జన్మలెత్తినా అలాంటి భార్య దొరకదురా..పెళ్ళికి ముందు అది మూగదని తెలిస్తే...ఈ పెళ్ళికి ఒప్పుకోవని నేనే అసలు విషయాన్ని దాచాను... దానికింత శిక్ష వేయకురా....కావాలంటే నాకు వెయ్యి ఏ శిక్షయినా.." కన్నీళ్ళతో ప్రాధేయపడిందా తల్లి.

"అమ్మా! అయ్యిందేదో అయ్యింది. ఆ మూగ మొద్దును అంగీకరించలేను. ఇంక నన్ను మాటలతో వేధించకు" అంటూ గది తలుపులేసుకున్న కొడుకు ప్రవర్తనకు కుమిలిపోయింది అన్నపూర్ణ.

తెల్లవారు ఝామున జీతగాడు తెచ్చిన వార్తకు తల్లీ కొడుకులిద్దరూ కొయ్యబారిపోయారు.

అనూరాధ నిద్రమాత్రలు మింగేసింది. ఆస్పత్రిలో చావు బ్రతుకుల మధ్య వుంది.

ఎర్రని ముఖమల్ గుడ్డలో చుట్టిన నాలుగైదు డైరీలు, ఓ లేఖ నీట్‌గా ప్యాక్ చేసి అతని పేర వచ్చాయి.

ఆ వార్త ఇచ్చిన జీతగాడు కళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

చిరాకుగా ఆ ప్యాకింగు విప్పాడు మనోజ్. ఏం రాసిందో మహాతల్లి. ఆత్మకథేమో! మూగది కదూ. రాతలెక్కువ. గుండ్రని అక్షరాలు అందంగా..పొందికగా..అనూలా...ఆలోచనల్ని విదిలించి లేఖలోని అక్షరాలు చదవసాగాడు:

నా బావా!

ధైర్యంగా ఇలా అన్నందుకు క్షమించు...నీ హృదయంలో నాకు చోటు లేదని తెల్సినా ఇలా అంటున్నానంటే చిన్నతనం నుంచీ నువ్వు నావాడివనే భావనతో పెరిగినందుకే. నా వూపిరి నీ పేరుగా ఆరాధించాను. జీవితం మూగబోయినా మనసు వీణమీద నీ పేరే పాడుకుంటూ, నీ భార్యనైనందుకు నా అంత అదృష్టవంతురాలు లేదని

## మళ్లీ పాత రోజులు

ఒకప్పుడు మల్టీస్టారర్ చిత్రాలు బాగా వచ్చి, సడన్‌గా సోలో హీరో సినిమాలు మాత్రమే రావడం మొదలెట్టాయి, దానికి కారణాలు హీరోల మధ్య మనస్పర్థలు, ఫాన్స్ మధ్య గొడవలు, నిర్మాతల బడ్జెట్టు ఇలా చాలా ఉన్నాయి. అయితే మళ్లీ ఆ ఒరవడికి శ్రీకారం చుడుతూ పి.బి.ఆర్ట్స్ వారు బాలకృష్ణ, కృష్ణ, కృష్ణంరాజులతో సినిమా తీస్తున్నారు. సినిమా విడుదలయ్యాక ముగ్గురు కృష్ణులు దుమ్ము దులిపి వదిలిపెడతారన్నమాట.



ఆనందించాను. నా మూగతనం ఇంత శాపాన్ని తెచ్చిపెట్టింది. నీకు తెలుసనుకున్నాను గానీ, నిన్ను మోసం చేయాలనుకోలేదు... ప్రేమించటం కన్నా ప్రేమించబడటంలోనే ఆనందం , అదృష్టం వుంది. నీకోసం పరచిన నా ఊహల, ఊసుల పల్లకీలు ఈ డైరీలు. నీకు నా చివరి కానుకలివి.

నీదాన్ని కాలేని

—అనూ

ఉత్తరం తర్వాత ఆ డైరీల్లోని పేజీలు తిరగేస్తుంటే అతని మనసు పిండినట్టవుతోంది. అనూ మనసులో బాల్యం నుంచి తన కోసం అల్లుకున్న ప్రేమలతలు ఎలా చిగురించి పూలు పూచి ఫలించాయో...ఎంత పిచ్చి ప్రేమను గుడిలా చేసి తన రూపాన్ని అందులో ప్రతిష్ఠించిందో...

ఇంత ప్రేమకు తాను అర్హుడా! కేవలం పైపై రుగుల కోసం, మూగ మువ్వలాంటి అనూని కాలదన్ని వెళ్ళిపోతున్న తనకి ఈ డైరీలు చూపును ప్రసాదించాయి. అవెవి రాలిన స్వప్నాలా?..కావు.... కావటానికి వీల్లేదు.ఇంత ప్రేమమయిని పొందిన తాను నిజంగానే అదృష్టవంతుడు. హాస్పిటల్‌కి పరుగెత్తుతున్న కొడుకుకేసి విభ్రమంగా చూసింది తల్లి.

*** *** ***

తెల్ల చీరలో మల్లెపూవులా కన్పిస్తున్న అనూని చూస్తుంటే మనోజ్‌కి గర్వంగా వుంది. 'తనకోసం ప్రాణాలైనా ఇచ్చే భార్య...!' నిజంగా అందరికీ లభించే అదృష్టం కాదు.

వికసిస్తున్న ప్రేమసుమాల పరిమళాలు గది అంతా వ్యాపిస్తున్నాయి.

ప్రేమగా ఆమె ముంగురులు సవరిస్తోంటే చిన్నగా నవ్వి పాల గ్లాసు అందించింది. ఆమె చేయి అందుకొని మంచం మీద కూర్చోబెట్టాడు. పాల గ్లాసు టేబుల్ పై వుంచి..'నన్ను క్షమించు అనూ!' అని చెప్పబోతున్న అతని పెదవులపై చేతిని వుంచి మృదువుగా ఆపి కళ్ళతో వద్దని వారించింది.

ఆ చేతిని అలాగే పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడు. గాజుల గలగలలు ఆమె మనోవీణలా రాగాలు పలికాయి. కాళ్ళ పాంజేబులు వలపు సందడులు చేశాయి.

కిటికీ లోంచి తొంగి చూస్తున్న ముద్దబంతి పువ్వు మీద వెన్నెల కిరణాలు వెల్లువలా కమ్ముకున్నాయి. తన్మయంగా ముద్దబంతి పూవు వెన్నెల అందెల్లో మొహం దాచుకొని సరికొత్త వేణుగానాన్ని వినిపించిది. దూరంగా ఎక్కడో ఘంటసాల గళం నుంచి విన్పిస్తోంది సుతి మెత్తగా!

"ముద్దబంతి పూవులో మూగ కళ్ళ ఊసులో
ఎవక జనమ బాసలు ఎందరికి తెలుసులే!



## సంఘవి సెక్స్‌పోజింగ్

అవకాశాన్ని, అవసరాన్ని బట్టి ఒంట్లోని ఏ అవయవాన్నయినా ఎక్స్‌పోజింగ్‌కు అభ్యంతరం లేదంటోంది సంఘవి. అయితే అలా చేసేముందు ఆ సినిమా నిర్మాత, దర్శకుల అనుభవాన్ని బట్టి చూపించాలా? వద్దా? అని నిర్ణయించుకోవడం జరుగుతుందని సంఘవికి అక్కలా కన్పించే అమ్మ రంజన చెప్తోంది.

# విన్నపాలు

నీవు ఈ విశ్వవీధి మలుపు తిరిగినవుడు నీ బొచ్చెలో ఏ సుగంధమూ పడనవుడు నీ పెదవి విప్పి ఓ అడుగు నడగిడి ఈ దేశ దేహకాల నిర్మాతాల్లోంచి ఏదో ఓ పక్కకు తప్పకున్నవుడు నిర్భయంగానైనా నిదానించి నాదగ్గరకు ఒచ్చినప్పుడు నీ 'గ్రీష్మతాపానికి ఓ మజ్జిక చుక్క ఇవుడే కాదవుడెవుడే కాదు ఎల్లవుడెవుడైనా ఇద్దామనే గాదా తీరి కూరుకు కూచున్నది కారణమేమంటే నీ దేహాన్ని ఇంత సడలించి నిన్నింత నిను నువ్వే సందేహించుకొనేట్టు చేసినంత ప్రేమద్రోహం చాల చిన్న దోమ కదా మన ఇద్దరి శరీరాల మీద పెదవి తన్నిన ముద్దు అయినా సరే నోర్ నేనెప్పుడూన్నా ఓ అనిర్ణీత నిర్మోహ వాక్యం తనూ పేరు లేని ప్రేమతోనూ ఆలపించుకుంటూంటే నేనన్నట్టు నెట్టేసుకున్నానూ ఎందుకంటే భయాన్నుంచి ఉభయ దేహల నీచ పరిచయాల ఉద్వేగాల్లోంచి కదా మనం విడివడాలి ఆ పరిచయాల్నించి కదా మనం అదృశ్యమవ్వాలి వెధురు వనాల్ని కోస్తున్న విప్వాల వీచికల్నించి కదా మనం కత్తులు నూరుకుంటూన్న తెగిన వేళ్ళతో భయపడాలి ఆ బయట పడాలి అయినా చూడూ నిను నేనెల్లవుడూ ఓ మృత్యువులా నా అమృత హస్తాలతో సాకుతూంటాను కదా ఎవుడన్నా ఆకాశం చేతులెత్తేసినవుడు ఒకప్పుడు తప్పితే ఆ ఒకానొకప్పుడు తప్పితే

—'మో'